విశాలాంధ్ర

వాల్మీకి మహర్షి జయంతి

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం యర్రబాలెం గ్రామంలో శనివారం వాల్మీకి నగర్‌లో శ్రీ ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను చేరెడ్డి. వెంకటేశ్వరరెడ్డి, మాజీ.డిఈఈ ఇరిగేషన్ గిద్దలూరు నియోజకవర్గ వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకను దేవాలయంలో పూజలు నిర్వహించారు. చేరెడ్డి. వెంకటేశ్వరరెడ్డి, మాట్లాడుతూ. శ్రీరాముడి చరిత్ర కావ్యంగా ఆవిర్భవించిందే వాల్మీకి రామాయణం అన్నారు. భారత దేశంలో కుటుంబ వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉందంటే అది రామాయణంతోనే అని సంస్కృత సాహిత్యంలో ఆదికవి, రామాయణ మహా కావ్యాన్ని లిఖించిన జ్ఞాననిధి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-కనిగిరి : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే విష జ్వరాలు బారిన పడకుండా ఉంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం పట్టణంలోని 13వ వార్డులో పర్యటించారు. వార్డులో చిల్ల చెట్లు పెరిగి ఉండటంతో, దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ విష జ్వరాలు వస్తాయని శుభ్రం చేయించమని మున్సిపల్ శానిటరీ సిబ్బందికి చూసించారు. చెత్తను కాలువలలో వేయకుండా ప్రతిరోజు ఇండ్ల ముందుకు వచ్చే కార్మికులకు అంద జేయాలని ప్రజలకు తెలియ జేశారు. మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు, కౌన్సిలర్ రిజ్వాన ఖాలక్, స్థానిక నాయకులు నాయబ్ రసూల్, మన్సూర్, సచివాలయం సిబ్బంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షికి నివాళులర్పించిన మంత్రి సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో వాల్మీకి మహర్షి జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని ఎలా రక్షించాలో వాల్మీకి మహర్షి తన రామా యణం ద్వారా ప్రజలకు అందించారని, మనిషి సన్మార్గంలో నడిచేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి, యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదవుల కేటాయింపులో అన్ని వర్గాలకు సమన్యాయం

- వైసీపీ ప్రభుత్వంపై బురదజల్లుతున్న టీడీపీ మాటలు నమ్మవద్దు
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వైసీపీ ప్రభుత్వంలో పదవుల కేటాయింపుల అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. పుల్లలచెరువు ఎంపిడిఓ కార్యాలయంలో నూతన ఎంపిపిగా ఉపాధ్యక్షులు కందుల వెంకటయ్య శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఎంపిడివో మరియదాసు ఎంపిపిగా కందుల.వెంకటయ్యతో ప్రమాణం చేయించారు. మంత్రి సురేష్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కందుల వెంకటయ్య నిస్వార్థ ప్రజాసేవకుడని కొనియాడారు. ఈ సమావేశంలో మంత్రి సురేశ్ మాట్లాడుతూ వెంకటయ్య గత నలభై సంవత్సరాలుగా రాజకీయాలలో రాణిస్తున్నాడని, 1987లో ముటుకుల సర్పంచిగా పనిచేసారన్నారు. నిబద్ధత, నిస్వార్థంతో పని చేసే వ్యక్తి, రాజకీయ విలువలున్న మంచి మనిషి వెంకటయ్య అన్నారు. ఎంపిపి వెంకటయ్య అందరూ ఎంపిటిసిలను కలుపుకొని మండలాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. నియోజకవర్గంలో పదవులు ఒక సామాజికవర్గానికె వచ్చాయనడం సరి కాదన్నారు. అన్నీ సామాజికవర్గాలకు పదవులు అందాయన్నారు. నియోజకవర్గంలోని పుల్లలచెరువు, త్రిపురాంతకం, ఎర్రాగొండపాలెం, పెద్దారవీడు, దోర్నాల మండలాలలో ఎంపిపి, జడ్పిటిసిలు ఎస్సీ,ఎస్టీ, బీసీలకు చెందినవారేనని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడవద్దని, వైసిపి ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. టిడిపి కులాల మధ్య చిచ్చు పెడుతుందని, ప్రభుత్వంపై బురదజల్లుతుందని ఆరోపి ంచారు. ఎంపిపి పదవికి గౌరవం, హుందాతనం వచ్చేలా ప్రవర్తించాలన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి ప్రవే శపెట్టిన పథకాల వల్ల అన్ని వర్గాల పేదలకు న్యాయం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ను వైసిపి మండల కన్వీనర్ బోగోలు వెంకట సుబ్బారెడ్డి, వైకాపా నాయకులు పూల మాలలు, సాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఎంపిపి కందుల. వెంకట య్యను మంత్రి సురేష్ సన్మానించారు. వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, మల్లపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల. రాములు, నాగమ్మల కుమారుడు ప్రవీణ్, అంజుల వివాహానికి మంత్రి సురేష్ హాజరయ్యారు. వధూ వరులు ప్రవీణ్, అంజులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం పుల్లల చెరువు గ్రామంలో తాను నిర్మించబోయే గెస్ట్ హౌస్‌కు మంత్రి సురేష్ శంకుస్థాపన చేశారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన ఎంపిపి కందుల వెంకటయ్యను ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, ప్రజలు పూలదండలు, సాలువాలతో ఘనంగా సన్మానించారు. వైసీపీ మండల కన్వీనర్ బోగోలు. వెంకట సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి మోర్తాల.సుబ్బారెడ్డి, మంత్రి సురేష్ పిఆర్వో బంకా శ్రీనివాసరావు, వైసిపి నాయకులుభూమిరెడ్డి. సుబ్బారెడ్డి, ఆవుల రమణారెడ్డి,కె.జానకీరఘు, వేముల వెంకటేశ్వర్లు, సర్పంచులు టి.సత్యనారాయణరెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వర నాయక్, బద్యా నాయక్, తహసిల్దార్ దాసు, ఎంపిడివో మరియదాసు, ఈవోఆర్డీ శరత్ బాబు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కంభం : శనివారం కంభం మండలంలో కంభం -2 సచివాలయం పరిధిలో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 23.94 లక్షలతో నూతనముగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని గిద్దలూరు నియజకవర్గ శాసనసభ్యుడు అన్నా వెంకట రాంబాబు ప్రారంభించారు. ముందుగా పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అన్నాను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. అన్నా రాంబాబు మాట్లాడు తూ, ముఖ్య మంత్రి జగనన్న పాలనలో రైతులకు అన్ని రకాల అభివృద్ధి జరిగిందన్నారు. జగనన్న ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసు కోవాలని అన్నా కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పదివేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పదివేల రూపాయలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జిపి రామారావు అన్నారు. శనివారం హనుమంతునిపాడు మండల పరిధిలోని ముప్పలపాడు గ్రామ సచివాలయంలో కరువు నివారణ చర్యలు వలసలను అరికట్టాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయ సిబ్బందికి ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ వర్షాలు లేక రైతులు ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారన్నారు. కరువు నివారణలో భాగంగా వ్యవసాయ కార్మిక కుటుంబాలకు కరెంటు చార్జీలను రద్దుచేసి కార్మిక కుటుంబ పిల్లల ఫీజులు ప్రభుత్వమే భరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం హెచ్.యం.పాడు మండల నాయకులు రాచూటి రామయ్య, జకరయ్య, సుందర్రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం..జగనన్న సురక్ష

ఎమ్మెల్యే కేపీ వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం పట్టణంలోని 16వ సచివాలయం పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని, అందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఆర్థిక లేమి కారణంగా అనారోగ్యంతో ఏ ఒక్కరు కూడా ఇబ్బంది పడకూడదనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం వైద్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అయితే నేడు ముఖ్యమంత్రి జగన్ అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులన్నీ భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు తెన్నుల గురించి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాలలో ఉండే పిల్లలకు సమృద్ధిగా పోషక విలువల గల ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే కె.పి నాగార్జునరెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్ మున్సిపల్ కౌన్సిలర్ కె నగేష్, వైసిపి నాయకులు ఎం ఉత్తమ్ కుమార్ ఎం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరువు జిల్లాగా ప్రకటించి, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలి

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ మౌలాలి

విశాలాంధ్ర-పామూరు : ఇటీవల గడిచిన కొంతకాలంగా వర్షాలు పడక ,ప్రత్యామ్నాయ నీటి సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్న దృష్ట్యా ప్రకాశం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ,రైతు లను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ మౌలాలి కోరారు. ప్రస్తుతం ఏడాది వర్షాలు లేక పంటలు సరిగా పండక, రైతులు రైతు కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం. ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయ రైతులు, కూలీలను, పేదలను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు,పేదలకు నేలకు 10000 పెన్షన్ తో పాటు నెలకు 35 కేజీల బియ్యం ఇవ్వాలని, పేద విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని, రైతులకు పంట నష్టం తో పాటు ఇచ్చిన పంట రుణాలు, మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, పశుగ్రాసం ఉచితంగా ఇవ్వాలన్న పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని శనివారం సచివాలయ కార్యదర్శికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి ప్రభాకర్, రైతు సంఘం నాయకులు రఘునాథరెడ్డి నాయకులు ప్రసాదు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ముప్పళ్ళపాడు సచివాలయం సిబ్బంది ఎక్కడ?

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని ముప్పళ్ళపాడు గ్రామ సచివాలయంలో సిబ్బంది అడ్రస్సు లేకుండా ఖాళీగా ఉన్న కుర్చీలు పంచాయతీలో రోజూ రకరకాల పనులు మీద వచ్చే వారికి కనీసం సమాధానం చెప్పేవారు కూడా సచివాలయంలో కన బడుటలేదు. సచివాలయం తాళాలు మాత్రం తీసి ఉంటారు కంప్యూటర్లు కుర్చీలు టేబుల్స్ మాత్రమే వచ్చిన వారికి దర్శనమిస్తాయి.తప్ప సచివాలయంలో ఏ ఒక్క అధికారి రావడం లేదు. దీనిపై పై అధికారులు ఎందుకు స్పందించడం లేదో అర్థము కాకుండా ఉన్నది ఒక్కరోజు రెండు రోజులు కాదు దాదాపు పది పదిహేను రోజుల నుండి సచివాలయ సిబ్బంది కార్యాలయానికి రాక గ్రామ ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు.నవంబరు 1వ తేదీ నుండి పూర్తిస్థాయి సిబ్బందితో సచివాలయ నిర్వహణ జరగని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో హెచ్ఎం పాడు మండల పరిషత్తు కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరుగుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రకాశం జిల్లా సమితి సభ్యులు జిపి.రామారావు తెలియ తెలిపారు.

కోమరోజి రంగయ్యకు నివాళులు

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణం లోని 6 టీవీ రిపోర్టర్ కోమరోజి.భరత్ తండ్రి కోమోరోజి.రంగయ్య అకాల మరణం చెందారు. భరత్ హొటల్ యజమాని రంగయ్య మృతి విషయం తెలుసుకున్న, ది కంభం ప్రెస్ క్లబ్ సబ్ డివిజన్ సభ్యులందరూ వెళ్లి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పఠాన్ అక్బర్ అలీ ఖాన్ మరియు జర్నలిస్ట్ మిత్రులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధ్యక్షులు అక్బర్ మాట్లాడుతూ, కంభం పట్టణంలోనే భరత్ హొటల్ అంటే ప్రతి మనిషికి తెలిసేతట్టు రంగయ్య హొటల్ రంగంలో ఎన్నో సవంత్సరాల అనుభవంతో వారి స్వహస్తలతో అమృతం లాంటి భోజనాలు మరియు కూరలు చేసి కంభం ప్రజలకు తినిపించేవారన్నారు. కరోన లాంటి విపత్కర పరిస్థితుల్లో ఎంతో మంది పేదవారికి ఇంట్లోనే భోజనం వండి తన కుమారుడు భరత్ చేత పేదలకు పంచిపెట్టేవారని, అధ్యక్షులు అక్బర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ది ప్రెస్ క్లబ్ సబ్ డివిజన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

రసం పీల్చు పురుగులపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మిరప పంటలలో రసం పీల్చు పురుగులు ఆశించిందని దాని పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ అన్నారు. మండలంలోని ఉమా మహేశ్వరపురం, పసుపుగల్లు గ్రామాలలో శనివారం మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మిరప పంటలో రసం పీల్చు పురుగులు పంటకు ఆశించకుండా ముందస్తు జాగ్రత్తగా వేప నూనెను లీటర్ నీటికి ఒక మిల్లి లీటర్ చొప్పున కలిపి నాటిన 20 రోజుల నుండి 40 రోజులకు ఒకసారి పిచికారి చేయాలన్నారు. ముఖ్యంగా తామర పురుగులు, తెల్ల దోమ పంటను ఆశించి, రసం పీల్చడం ద్వారా ఆకు ముడత మరియు వైరస్ తెగుళ్లు ఉన్నా యన్నారు. మిరప రైతులు అధికారులసూచనలు సలహాలు పాటించి పంటలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట

మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ హయాంలోనే గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట వేశామని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. వైసిపి పాలనలో కనిగిరి నియోజకవర్గంలోని 135 పంచాయతీల్లో తాగునీరు, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, సైడు కాలువలు లేక ప్రజలు అల్లాడుతుంటే వైసీపీ పాలకులు గాని అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. శనివారం కనిగిరి మున్సిపాలిటీ చింతల పాలెంలోని గడ్డమీద పల్లెలో మన ఊరు.. మన ఊరు, బాబుతో నేను కార్యక్రమం జరిగింది. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ చంద్రబాబు అక్రమ అరెస్టు తీరును ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కనిగిరి వైసీపీ పాలనలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండ కడుతూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, గుడిపాటి ఖాదర్, షేక్ అహ్మద్, కోట సురేష్ బాబు, పిచ్చల శ్రీనివాసరెడ్డి, వాజీదా,పార్వతీ, అరుణ, కరిముస్సీసా పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెదఅలవలపాడు గ్రామపంచాయతీ రైతు భరోసా పరిధిలోని ఖరీఫ్ 2023 సంవత్సరం ఈ క్రాఫ్‌కు సంబంధించి సామాజిక తనిఖీలలో భాగంగా ముందుగా గ్రామ సభ నిర్వహించి అనంతరం మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఈ క్రాఫ్ నివేదికను ప్రదర్శించారు. అనంతరం గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రావణి రైతులకు చదివి వినిపించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలం లోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలో 2023 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ క్రాఫ్ నమోదు చేసుకున్న రైతుల వివరాలను రైతు భరోసా మరియు ప్రదర్శనంగా అందుబాటులో ఉంచినట్లు ఈ నెల 29వ తేదీ వరకు జాబితాలు ప్రదర్శిస్తున్నట్లు రైతు సోదరులు సామాజిక తనిఖీ నిమిత్తం జాబితాలో ఏమైనా అభ్యంతరాలు సవరణలు ఉన్న సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద ఫారం నింపి లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలన్నారు ఏవైనా తప్పులు ఉంటే సరిచేసి తుది జాబితాను ఈనెల 30వ తేదీ అందు బాటులో ప్రదర్శించబడుతుందన్నారు. మండల వ్యవసాయ అధికారి జి వెంకట స్వామి పుల్లయ్యతో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రావణి పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాలో 450 మందికి ఉద్యోగాలు

నియామక పత్రాలు అందజేసిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్దన్ రావు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళా నందు సుమారుగా 720మందికి పైగా హాజరు కావడం జరిగినది, వారిలో 450 మందిని వివిధ కంపెనీలకు ఏంపిక కావడం జరిగినది. దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ నియోజకవర్గ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దాదాపు 22 కంపెనీల ద్వారా 500 మందికి పైగా ఉద్యోగాల కల్పన ఈ జాబ్ మేళా ద్వారా కల్పిస్తున్నామని, ఉద్యోగాలలో చేరిన తరువాత పని అనుభవంతో భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు పొందవచ్చు అనీ తెలిపారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక సైకో జగన్ కొత్త కంపెనీలు తీసుకురాకపోవడం వల్ల ఉద్యోగాలు లేక చాలామంది నిరుద్యోగులగా వుండి పోతున్నారు రేపు టీడీపీ అధికారంలోని వచ్చాక ఇలాంటి మరెన్ని కంపెనీలు తీసుకువచ్చి మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరో, డైకిన్, మై సెల్ కంపెనీ, హెట్రో పార్మా, ఆపోలో, స్టార్ కంపెనీల హెచ్ ఆర్ ప్రతినిధులు, మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, పి వెంకటేశ్వరెడ్డి, షైక్ కపిల్ బాషా, గార్లపాటి శ్రీనివాసరావు,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పాకల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-సింగరాయకొండ : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు 5గురు విద్యార్థులు సింగరాయకొండ మండలం పాకల పాఠశాల నుంచి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్ ప్రసాద్ గారు తెలిపారు. యు .14 బాలుర విభాగంలో వాయల.ప్రశాంత్ , యు - 17 బాలికల విభాగంలో ఇద్దరు బాలికలు కె.త్రిగుణ,కె. సిపోరా అండర్ - 19 బాలికల విభాగంలో ఇద్దరు బాలికలు కె.నందిని, సి.హెచ్. బ్లెస్సీ అమూల్యతో 5గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారు. ఎంపిక పోటీలు సంతనూతలపాడులో జరిగాయి.ఎంపికైన యు-19 విధ్యార్థులు వచ్చేనెల 4 నుంచి 6 వరకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యులు పి.హజరత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ సెక్రటరీలు ఆదినారాయణ, వనజ గ్రామస్తులు, ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియపరిచారు.

పొగాకు రైతులకు సబ్సిడీ ఇవ్వాలి

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక రైతు భరోసా కేంద్రం నందు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి సెక్రటరీ నంబూరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారము ఘనంగా నిర్వహించారు. ప్రధమంగా స్థానిక ప్రధాన కూడలి నుండి రైతు భరోసా కేంద్రం వరకు రైతులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరము దొనకొండ మండలం నుండి దర్శి మండలం నుండి కురిచేడు మండలం నుండి పొగాకు పండించే రైతులతో సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అధ్యక్షులు మునికరా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశములో 4.57 కోట్ల మంది పొగాకు పంట ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి కల్పిస్తుంది అన్నారు. మన రాష్ట్రములో పొగాకు ఉత్పత్తి రైతుల పండిస్తున్నారని మన రాష్ట్రంలో రాజమండ్రిలో పొగాకు పరిశోధన కేంద్ర సంస్థ ఉందని సుస్థిర భూ రక్షణ చర్యలు చేపట్టడం తక్కువ ఖర్చులతో కూడిన నూతన సాంకేతిక పరిజ్ఞానముతో పంట దిగుబడి పెంచు కోవాలని బార్లీ పంట పూర్తిగా వర్షాధారంతో పడుతుందని అందువలన ఈక్రాపు విధానము అమలు చేసి భీమాను చేసుకోవాలని ప్రస్తుత కాలంలో వర్షాలు తగినంత పడటం లే నందున ప్రభుత్వము రైతులకు బిందు తుంపర పరికరాల అందిం చాలని బర్లీ వ్యవసాయంలో యాంత్రిక పద్ధతిలో చేయడానికి సబ్సిడీ రైతులకు ఇవ్వాలని సూచిం చారు. మన రాష్ట్ర ప్రభుత్వానికి పొగాకు ఉత్పత్తులపై సంవత్సరానికి సుమారు 70 వేల కోట్లు ఆదాయం వస్తుందని తెలిపారు ఈ పొగాకు ఎగుమతి ఉత్పత్తుల ద్వారా సుమారు 13 వేల కోట్లు ఆదాయం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కురిసేడు మండల రైతులు దొనకొండ మండల రైతులు దర్శి మండల రైతులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షికి నివాళులు

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖా గ్రంధాలయంలో రామాయణం రచయిత వాల్మీకి మహర్షి 152వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రంథ పాలకులు గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వాల్మీకి మహర్షికి నివాళులు అర్పించారు. అనంతరం వాల్మీకి మహర్షికి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కె.నర సింహారావు, శ్రీనివాసరావు, కీర్తి, సురేష్, సునీల్, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం బిస్కెట్స్ చాక్లెట్స్ పంచటం జరిగినది.

విద్యార్థులకు విద్యాసామాగ్రి, బిస్కెట్లు పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని ఎస్సీ బీసీ కాలనీలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 185 మంది విద్యార్థులకు వైఎస్ఆర్సిపి నాయకురాలు కంది ప్రమీలారెడ్డి పరీక్ష అట్టలు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు పేదలని, అలాంటి వారికి నా వంతుగా సహాయం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇంకా ఎవరికైనా విద్యార్థులకు అవసరమైతే అండగా ఉంటానని ప్రధానోపాధ్యాయురాలుకు ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులు అందజేత

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన కామిసేట్టి బాల నాసర్ కొన్నిరోజుల క్రితం రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు. అతను వైయస్సార్ బీమా పథకంలో నమోదు కావడంతో మట్టి ఖర్చులకు రావలసిన నగదును తన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ నగదు అందజేత కార్యక్రమంలో సర్పంచ్ కృపావతి,కార్యదర్శి కల్యాణి,వెల్ఫేర్ ఓబులు,మండల సచివాలయం కన్వీనర్ ఎల్లారెడ్డి, వైసిపి నాయకులు శంకర్‌రెడ్డి, వరప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల వివరాలు నమోదు చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందిన వివరాలను కంప్యూటర్లో నమోదు చేయాలని ఎంపీడీవో ఎన్ వి ఎల్ హనుమంతరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో శనివారం వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. ఈ మధ్య విడుదల చేసిన అన్ని రకాల పథకాలు లబ్ధిదారులకు అందిన వివరాలను లబ్ధిదారులతో తంబు వేయించి వెక్టార్ కంట్రోల్ యాప్‌లో నమోదు చేసి పూర్తి సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీదేవి పాల్గొన్నారు.

30లోగా పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పంటలు సాగు చేసిన రైతులు ఈనెల 30 లోపు పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు వద్ద నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్ బాబు సూచించారు. 2023 ఖరీఫ్‌లో ఈ క్రాఫ్ నమోదైన రైతుల వివరాల జాబితా సామాజిక తనిఖీ గ్రామ సభను శనివారం నాగులుప్పలపాడులో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏడిఏ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలలో, సచివాలయాలలో సామాజిక తనిఖీ నిమిత్తం 2023 ఏడాదికి గాను ఈ క్రాఫ్ నమోదు చేసుకున్న పంటల జాబితాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామసభ నిర్వహించి జాబితాలోని రైతుల పేర్లు చదివి వినిపించడం జరుగుతుందన్నారు. ఆ జాబితాలో ఈ క్రాఫ్ నమోదు కాని రైతులు ఎవరైనా ఉంటే గ్రామ సభలో అర్జీలు అందించి నమోదు చేసుకోవాలన్నారు. పంటలు వివరాలలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే అర్జీ అందించిన వెంటనే నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 30లోగా ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలన్నారు. వచ్చేనెల ఒకటి తరువాత తుది జాబితా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. మద్దిపాడు ఏఎంసి చైర్మన్ మారేళ్ళ బంగారు బాబు మాట్లాడుతూ రైతులు ఈ క్రాఫ్ నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే పంట నష్టపరిహారం, ఉచిత పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాలకు పంటలు నష్టపోతే ప్రభుత్వం నుండి నష్టపరిహారం రైతులు అందుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామాజిక తనిఖీ గ్రామ సభలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.వెంకట్రావు, ఉద్యానవన శాఖ ఏవో ప్రత్యూష, హారిక రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి

జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఆన్‌లైన్ టాస్క్ లేదా ప్రీపెయిడ్ ఇన్వెస్ట్ మెంట్ టాస్క్ ల పేరుతో ల జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తముగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. సైబర్ నేరగాళ్ళు నిరుద్యోగులు, వ్యాపారులు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చిన్న చిన్న టాస్క్ లు చేసే పార్ట్ టైమ్/వర్క్ ఫ్రమ్ హోమ్ జాబ్ అంటూ లింక్ మెసేజ్ పెడతారని, ఆసక్తి కల్గి ఎవరైనా సంప్రదిస్తే వారికి మొదట చిన్న టాస్క్ ఇచ్చి అది పూర్తి చేసిన వెంటనే కొంత అమౌంట్ (రూ.100 నుండి రూ.500) వారి అకౌంట్ కి పంపి నమ్మకం కల్గిస్తారని, ఆ తర్వాత వారిని టెలిగ్రామ్ గ్రూప్ లో యాడ్ చేసి ఆకర్షణీయమైన ప్రీపెయిడ్ టాస్కుల్లో ఇన్వెస్ట్ చేస్తే మంచి లాభాలు వస్తాయని లింకులు పెడతారని, ఆ లింక్ ద్వారా వారి వెబ్ సైట్ లో రిజిస్టర్/సైనప్ చేసుకోవడానికి కొంత ఫీజ్ కట్టించుకుని ఫ్రీ పెయిడ్ టాస్క్ చేసాక అదనంగా కొంత బోనస్ కలిపి ఇచ్చి వారిని మరింత నమ్మేలా చేసుకుంటారని, ఆ తర్వాత ఒక్కో టాస్క్‌లో ఎక్కువ అమౌంట్ కట్టించుకుంటూ భారీ ప్రాఫిట్ ఆన్లైన్ వాలెట్లో చూపిస్తారని, ఇలా ఏడు, ఎనిమిది టాస్క్ ల తరువాత మధ్యలో వదిలేస్తే ఇప్పటివరకు కట్టిన అమౌంట్ రాదని చెప్పి వారిచేత లక్షల్లో ఇన్వెస్ట్ చేయిస్తారని, చివరకు టాస్క్ తప్పుగా చేసారని చెప్పి ఆన్లైన్ ఖాతాలో చూపించిన నగదును మాత్రం విత్ డ్రా చేసుకునే వీలు లేకుండా చేసి మొత్తం అమౌంట్ విత్ డ్రా చేసుకోవాలంటే జీఎస్టీ, ఇతర పన్నులు చెల్లించాలని మోసం చేస్తారని జిల్లా ఎస్పీ తెలియజేసారు. ఆన్‌లైన్ టాస్కులను పూర్తి చేసే పార్ట్ టైమ్ జాబ్ ద్వారా కొంత అదనపు ఆదాయాన్ని పొందాలనే ఆశతో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును స్కామర్‌లకు కోల్పోతున్నారని జిల్లా ఎస్పీ గారు ఆవేదన వ్యక్తం చేసారు. కాబట్టి ఇలాంటి నకిలీ ఆన్‌లైన్ టాస్క్ లేదా ఇన్వెస్ట్ మెంట్ స్కీం లతో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలియజేసారు.

పాటించాల్సిన జాగ్రత్తలు :

ఆన్ లైన్ టాస్క్ లు చేసే వర్క్ ఫ్రమ్ హోమ్, పార్ట్ టైమ్ జాబ్ పేరుతో గుర్తు తెలియని నంబర్ల ద్వారా వాట్సాప్, మెయిల్స్ కు వచ్చే సందేశాలకు స్పందించకుండా ఉండడమే మంచిది. ఏవైనా అనుమానాస్పద సందేశాలు లేదా ఉద్యోగ ఆఫర్‌లను అధికారులకు లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లకు రిపోర్ట్ చెయ్యండి. వెంటనే ఆ నెంబర్ ను బ్లాక్ చెయ్యండి. మీరు ఏదైనా పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ఇన్వెస్ట్మెంట్ స్కీంలలో చేరేటప్పుడు మీ కుటుంబం లేదా స్నేహితులు, మంచి సలహాదారులతో చర్చించండి. ప్రజలు ఆన్ లైన్ టాస్క్ లు ద్వారా చేసే ఉద్యోగాలు చేయాలనుకుంటే, వాటి గురించి పూర్తిగా తెలుసుకోని మాత్రమే వాటిలో చేరాలి. పార్ట్‌టైమ్ ఉద్యోగాల ఆఫర్ పేరుతో వచ్చే సందేశాల్లో పేలవమైన వ్యాకరణం, స్పెల్లింగ్ మిస్టేక్స్ వంటి సంకేతాలు ఉంటే అది మోసపూరితమైనదని గుర్తించాలి. ఏ ఇన్వెస్ట్మెంట్ స్కీమ్ అయినా మీకు ఎక్కువ మొత్తంలో లాభాలు వస్తాయంటే కచ్చితంగా అది భారీ మోసమని గ్రహించాలి.

నికర జలాల సాధనకు 3న జిల్లా సదస్సు

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కృష్ణా జలాల పునః పంపిణీపై, కేంద్ర ప్రభుత్వ గజిట్ నోటిఫికేషన్, ప్రకాశం జిల్లా భవిష్యత్తు, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు నికరజలాల సాధన, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై నవంబర్ 3న మార్కాపురంలోని పూలసుబ్బయ్య భవన్ జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం యర్రగొండ పాలెంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా సదస్సు గోడపత్రికలను ఆవిష్కరించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బాచావత్ ట్రిబ్యునల్ 811 టీఎంసిల కృష్ణానది జలాలను కేటాయించిం దన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలను కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా నీటి వివాదం సృష్టించి రానున్న తెలంగాణ ఎన్నికలలో రాజకీయ లబ్ది పొందాలనే కుట్ర పూర్తిమైన నిర్ణయాన్ని మోదీ సర్కారు చేసిందన్నారు. అదే జరుగుతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందన్నారు. అందులోనూ మన ప్రకాశం జిల్లాకు ప్రాణదాయని అని చెప్పుకుంటున్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ కు నీరుండవన్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు కింద భాగంలో ఉన్న మన జిల్లాకు నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇంత జరుగుతున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే పరిస్థితుల్లో లేకపోగా తెలంగాణ ప్రభుత్వంతో లాలూచీ పడినట్లుగా అర్థమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అందులోను మన ప్రకాశం జిల్లాను రక్షించుకోవలసిన తక్షణ అవసరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిఎస్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య, ఆవుల యోగయ్య, విశ్వరూపాచారి పాల్గొన్నారు.

నేడు పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-పామూరు : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు ఎస్సై కే సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు రక్తదాన శిబిరమును సీఐ శ్రీనివాసరావు ప్రారంభిస్తారు. రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఎస్సై కే సురేష్ కూర్చున్నారు.

జూదరుల అరెస్టు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం ఎర్రఓబున పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఇద్దరిని శనివారం ఎస్సై రామకృష్ణ పట్టుకొని వారి వద్ద నుంచి 2800 వందల నగదు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దర్శి కోర్ట్‌లో హాజరు పరుచనున్నట్లు చెప్పారు. ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసలై కుటుంబాలను చిత్తూ చేసుకోవద్దని అన్నారు. క్రికెట్ బెట్టింగులు నిర్వహించు వారిపై నిఘా ఏర్పాటు చేసి చేశామని వారిని పట్టుకోవడం జరుగుతుందనివరి పై కటింగ్ సెర్లే ఉంటాయని అన్నారు. యువత ఈజీ మనీ కోసం ఇలాంటి వ్యసనాలకు పాల్పడవద్దని ఆయన చెప్పారు.

'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' విజయవంతం చేయాలి

- జగన్ దుర్మార్గాలను ప్రజలకు వివరించాలి
- గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించే "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నవంబర్ 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో ప్రతీ తెలుగుదేశం కార్యకర్త మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రతీ ఒక్కరికి తెలియచెప్పాలన్నారు. మహిళా సంక్షేమం కోసం ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, యువత కోసం యువ గళం ద్వారా నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు, రైతులకు యేటా 20 వేల ఆర్థిక సహాయం, బీసిలకు రక్షణ చట్టం, ఇంటింటికి ఉచిత మంచినీటి కుళాయి, బీసిలకు రక్షణ చట్టం, పూర్ టూర్ రిచ్ వంటి పథకాల పట్ల అన్నీ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలన చేస్తున్నాడని ఓటమి భయంతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారని, జగన్ చేస్తున్న దుర్మార్గాలను ప్రతీ గ్రామంలో ప్రజలకు వివరించాలని, రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, తెలుగుదేశం పార్టీ గిద్దలూరు నియోజకవర్గంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు, ఆరు మండలాల అధ్యక్షులు, సర్పంచులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వీరగంధం నాగేశ్వరరావు మృతికి మాజీ ఎమ్మెల్యే బీఎన్ సంతాపం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : చవటపాలెం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వీరగంధం నాగేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ నాగేశ్వరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కాకర్ల లక్ష్మీ వరప్రసాద్, గుమ్మడి సాయిబాబా, షేక్ ఖాజావలి, చుండూరి నాగేశ్వరరావు, గూడూరు ఝాన్సీ ఉన్నారు.

నేడు పత్రాల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-కొమరోలు : పత్రా కులస్తుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు కొమరోలు మండలంలోని నూతన ఎంఎస్ రెస్టారెంట్ పైన నిర్వహించడం జరుగుతుందని కావున పత్రా సోదరులందరూ కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కొమరోలు జడ్పిటిసి సారె వెంకట నాయుడు కోరారు.

8న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

విద్యార్థి యువజన సంఘాల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : విశాఖ ఉక్కు పరిరక్షణ కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ప్రకాశం జిల్లా యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీలకు శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని కోరుతూ నవంబర్ 8వ తేదీన జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ఎల్బీజీ భవనంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలోఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్, పిడిఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి యల్ రాజశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మా రెడ్డి. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి గులాం హుస్సేన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె ఎఫ్ బాబు, ఏపీ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ జగదీష్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగరాజు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు కె విజయ్. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.వి పిచ్చియ్య తదితరులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసింది పైగా రాష్ట్రంలో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేసి మరోసారి ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. ఈ వైఖరిని ఖండిస్తూ విశాఖ ఉక్కు ఉద్యమం ప్రారంభించి 1000 రోజులు అయిన సందర్భంగా ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ బందుకు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు "లైంగిక వేధింపుల నుండి మహిళలు మరియు పిల్లల రక్షణలో సామాజిక పాత్ర అనే అంశంపై జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. పోటీలలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలు, అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వక్తృత్వపు పోటీలకు న్యాయనిర్ణేతగా ఉపాధ్యాయురాలు నాగరాజ కుమారి, లక్ష్మీకాంతమ్మ వ్యవహరించారు. ఎఆర్ అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయుట, విద్యార్థి దశ నుంచే సమాజం, పోలీస్ వ్యవస్థ, చట్టాలపై అవగాహన, స్ఫూర్తి కల్పించుటమే ఉద్దేశ్యంగా ఈ వక్తృత్వపు పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, హరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

విశాలాంధ్ర-గిద్దలూరు : జిల్లా గిద్దలూరు పట్టణము నందు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు ఆశ్వీజ మాసం పౌర్ణమి నాడు వాల్మీకి మహర్షి జయంతిని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు రామకృష్ణ ధ్యానమందిరం అధ్యక్షులు పూనూరు హనుమంత రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వాల్మీకి మహర్షి లేకపోతే రామాయణమే లేదన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ని ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మాగులూరి శ్రీకాంత్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వీరాంజనేయరెడ్డి, సత్యానంద స్వామి, చీమలదిన్నె ఉమామహేశ్వరరావు, భారత సైనికులు గోపాల్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతుల ఆందోళన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : సాగునీరు కొరకు రైతులు ఆందోళన బాటపట్టిన సంఘటన శనివారం ఉప్పుగుండూరులో జరిగింది కొమ్మమూరు మట్టిగుంట పంపింగ్ షెడ్డు పరిధిలో ఉన్న మాగాణి భూముల్లో నాట్లు వేసారు ప్రస్తుతం నీరలేక నెర్రులిస్తుండంతో సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని రైతు కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు చిన్న గంజాం మధ్య ఉన్న కొమ్మమూరు కాలువ వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కౌలు రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీకాంత్ మాట్లాడుతూ జులై నెలలో తొలకరితో పాటు కాలువ నీళ్ళ రావడంతో ఆపరిధిలో మాగాణి నాట్లు వేసారన్నారు. ఈపాటికే ఎకరానికి 25వేల దాకా ఖర్చు చేసారన్నారు ప్రస్తుతం నీరు లేక ఎండు మొఖం పట్టడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. ఏమిచేయాలో దిక్కుతో చని పరిస్థితిలో రోడ్డు ఎక్కవలసి వచ్చిందన్నారు. పట్టిసీమ పులిచింతల నుండి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. సమస్యను చరవాణిలో తెలుసుకున్న ఇరిగేషన్ ఇఇ స్పందిస్తూ సోమవారం నాటికి నీటిని విడుదల చేస్తామని హామీఇచ్చారు దాంతో రైతులు అప్పటికి నీళ్ళు ఇవ్వక పోతే మంగళవారం నుండి రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. ఆతదుపరి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి జి.బసవపున్నయ్య, రైతులు జి సతీష్, నల్లూరి భాస్కరరావు, మచ్చాని సుబ్బారావు, జాగర్ల మూడి సాయి ప్రసాదు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరి కొండయ్యను పరామర్శించిన వరికూటి

విశాలాంధ్ర-సింగరాయకొండ : అనారోగ్యంతో బాధపడుతున్న ఈనాడు దినపత్రిక విలేఖరి తన్నీరు కొండయ్యను శనివారం సింగరాయకొండ లోనిఆయన నివాసానికి వెళ్లి కొండేపి నియోజకవర్గ ఇన్చార్జివరికుటి బాబు కొండయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునీ. కుటుంబ సభ్యులకు నేనున్నానంటూ అను ధైర్యాన్ని ఇచ్చి భరోసా కల్పించారు. ఆయన వెంట మండల వైస్ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి ముల్లపూడి సత్యనారాయణ పేర్రాజు పీట్లా. బ్రహ్మయ్య. నాగేశ్వర్ రెడ్డి . నూతలపాటి శ్రీనుకరీం. పా దర్తి కోటి. కన్నీరు నాగేశ్వరరావు విజయ్ మి దసల అశోక్ కిరణ్ తదితరులున్నారు.

హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : బైకుపై వెళ్ళే ప్రయాణికులు హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అని యస్ ఐ సుమన్ సూచించారు. త్రిపురాంతకం మండలంలోని మేడపి టోల్ ప్లాజా వద్ద నో ఆక్సిడెంట్ డే యస్ పి మల్లికాగార్గ్ ఆదేశాల మేరకు నిర్వహించారు.జాతీయ రహదారిపై హెల్మెట్ లేకుండా ప్రయాణించే ప్రయాణికులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు.శరీరంలో అతి సున్నితమైన భాగం తల అని తలకు గాయాలు అయ్యి ప్రాణాలు కోల్పోయిన చలా మంది ఉన్నారని అన్నారు. రోడ్ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలు చాలా దయనీయ పరిస్థితుల్లో వున్నాయని తెలిపారు. పక్కనే వున్న హెల్మెట్ తీసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. హెల్మెట్ కొనుగోలు చేసిన ప్రయాణికులకు హెల్మెట్ దరింపచేసి వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో తన సిబ్బంది మద్దయ్య, రెడ్యానాయక్,మబ్బులు బాషా వున్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో ప్రభుత్వంలో విలీనమైన ఏఇడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీటీజి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకటరావు, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం 2022 మార్చి నెల నుంచి ప్రస్తుతం ఆగస్టు 2023 వరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 200 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు ప్రభుత్వంలో విలీనమైయారు అన్నారు.నేటికీ వీరికి పీఎఫ్ సౌకర్యం గాని ఏపీజీఎల్ఐ కటింగ్ గాని జరగలేదు కనుక వారికి వచ్చే పిఆర్సి బకాయిలు గాని డి ఏ అరియర్స్ గాని పిఎఫ్ అకౌంట్ లో మాత్రమే జమవుతాయి కనుక గత మార్చి నుంచి ఇద్దరు జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించిన నేటి వరకు జిల్లా పరిషత్ సీఈఓకి ప్రొసీడింగ్ ఇవ్వలేదు కనుక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది వెంటనే స్పందించి ప్రభుత్వంలో విలీనమైన ఉపాధ్యాయులకు ప్రొసీడింగ్ ఇచ్చి వారి జీతాల నుంచి పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ కటింగ్ చేయాలని అసిస్టెంట్ డైరెక్టర్ వాణి సురేఖకి వినతిపత్రం సమర్పించారు.

పూజిత జ్ఞాపకార్థం నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలో స్థానిక సాయి తేజ ఫర్నిచర్స్ అధినేత కటకం. సురేంద్రబాబు తన కుమార్తె స్వర్గీయ కటకం.పూజిత 7 వ వర్ధంతిని పురస్కరించుకొని,శనివారం ఆమె జ్ఞాపకార్థం 10 మంది నిరుపేదలకు నిత్యావసర వస్తువులను సయ్యద్.జాకీర్ హుస్సేన్ చైతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జెడ్పిటిసి సయ్యద్. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, సురేంద్రబాబు తన కుమార్తె మీద మమకారంతో ప్రతి ఏటా ఆమె జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం. అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మొఘల్. మహబూబ్ బేగ్, మాజీ మండల విద్యాశాఖ అధికారి షరీఫ్, కటకం ప్రదీప్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-పెద్దదొర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని స్థానిక గ్రంథాలయం నందు వాల్మీకి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమము నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటమునకు గ్రంథపాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి పూలమాల వేసి, అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వాల్మీకి మహర్షి గురించి వివరించడం జరిగింది.మొట్టమొదటగా రామాయణమును వాల్మీకి వాల్మీకి మహర్షి సంస్కృతంలో రాయడం జరిగింది, దానిని తెలుగులోకి అనువదించి రామాయణం గురించి తెలియజేయడం జరిగింది, అలాగే వాల్మీకి సంఘం వారు వాల్మీకి విగ్రహానికి పూల మాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి పుల్లయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.